
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 281 | గురువారం 31 జూలై 2025 | పేజీలు : 4 | వెల : 3/-



## ఆంధ్ర క్రికెట్ సంఘం ఎన్నికలకు

# సర్వం సిద్ధం



**కేశినేని చిన్ని సానా సతీష్ బాబు ఎన్నిక లాంచనమే**

**బీజేపీ విశాఖ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు తీవ్రయత్నాలు**

**క్రికెటర్ల అందరి చూపుమంత్రి లోకేశ్ పైన**

**ఓటర్ల ముసాయిదా విడుదలతో వేడెక్కిన రాజకీయం**

**రాయలసీమకు న్యాయం చేయాలి**

**ఆగస్టు 3న నామినేషన్లు, 16న పోలింగ్**

**(అంకుశం, ప్రతినిధి అమరావతి, జులై 31):**


భారత క్రికెట్ కంట్రోల్ బోర్డుకు అనుబంధంగా పనిచేస్తున్న ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది గత 70 సంవత్సరాలకు పైగా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆంధ్రాలో క్రికెట్ అభివృద్ధి కోసం అనేక చర్యలు తీసుకుంటూ ఎందరో అంతర్జాతీయ క్రికెటర్లను తయారు చేసిన ఘనత ఆంధ్ర క్రికెట్ సంఘంది రాష్ట్రంలోని క్రికెటర్లందరూ ఆంధ్ర క్రికెట్ ఎన్నికలపై ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు ఈ ఎన్నికల్లో దాదాపుగా పాత కార్యవర్గ సభ్యులే తిరిగి ఎన్నికయ్యే అవకాశం ఉన్నట్లు అంకుశం పరిశీలనలో తేలింది రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ చూపి ప్రభుత్వం వచ్చిన వెంటనే తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ఉన్న నేతలను ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధినేతలను చేస్తూ నిర్ణయం తీసుకున్నారు అందుకు అనుగుణంగా గత ఏడాది విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఇతర కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు నూతన కార్యవర్గం కేవలం ఒక ఏడాది పైగా మాత్రమే పని చేసింది తర్వాత ఇప్పుడు ఎన్నికలు వచ్చాయి ఎన్నికలు మూడు సంవత్సరాలు పాటు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకునేందుకు జరుగుతున్న విషయం తెలిసిందే ఇందులో భాగంగా మరల ఇదే కార్యవర్గాన్ని కొనసాగించాలని దాదాపుగా ఒక నిర్ణయానికి నారా లోకేష్ వచ్చినట్లు తెలిసింది కేశినేని చిన్నిసానా సతీష్ బాబు నాయకత్వంలో నూతన - మిగతా2లో

## చంద్రబాబు పర్యటనలో ఎటువంటి లోపాలు ఉండకూడదు

**పకడ్బందీగా సీఎం చంద్రబాబు పర్యటనా ఏర్పాట్లు**

**రేపు జమ్మలమడుగులో పర్యటన.. జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ఆదేశం**





**కడప/జమ్మలమడుగు :జులై 31**

కడప జిల్లాలో జరుగునున్న సీఎం చంద్రబాబు నాయుడు పర్యటనలో ఎటువంటి లోపాలు ఉండకుండా పగడ్బందీగా నిర్వహించాలని అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలని కడప జిల్లా ఇన్చార్జ్ మంత్రి సవిత అధికారులకు ఆదేశించారు సీఎం చంద్రబాబునాయుడు శు క్రవారం జమ్మలమడుగుకు ఆగస్టు ఒకటిపర్యటనకొస్తున్న నేపథ్యంలో ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సీఎం చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను గురువారం మంత్రి సవిత - మిగతా2లో

## బాలకృష్ణను కలిసిన సానా సతీష్ బాబు

**కాకినాడ జిల్లా వ్యాప్తంగా క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాలను నిర్వహించండి**

**కాకినాడ లో రాబోయే క్యాన్సర్ రేడియేషన్ పై చర్చించిన సానా సతీష్ బాబు**



**అంకుశం ప్రతినిధి అమరావతి జూలై 31**



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ నియోజకవర్గంలో రాబోవు రోజుల్లో చేసే అభివృద్ధిపై కేంద్రం నుంచి నిధులు రాబట్టేందుకు ఢిల్లీ పర్యటనకు వచ్చారు ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణను రాజ్యసభ సభ్యులు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిసానా సతీష్ బాబు కలిశారు గురువారం విచ్చేసిన బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ చైర్మన్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ సీ.ఈ.వో డాక్టర్ కూరపాటి కృష్ణయ్యలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సానా సతీష్ బాబు కాకినాడలో అతి త్వరలో ఏర్పాటు చేయబోయే క్యాన్సర్ రేడియేషన్ కేంద్రానికి సాంకేతిక వైద్య సహకార అందించడం పైన అలాగే కాకినాడ జిల్లా వ్యాప్తంగా క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాలను నిర్వహించడంపై నందమూరి బాలకృష్ణతో ప్రధానంగా చర్చించారు , కాకినాడ జిల్లా వ్యాప్తంగా తొలిదశలో క్యాన్సర్ని గుర్తించి ప్రజలకు చికిత్స అందుబాటులో ఉండే విధంగా క్యాన్సర్ చికిత్స అందించడమే లక్ష్యంగా నాణ్యమైన క్యాన్సర్ వైద్య సేవలు అందించాలని నందమూరి బాలకృష్ణ కు సానా సతీష్ బాబు విజ్ఞప్తి చేశారు గత నాలుగు దశాబ్దాలకు పైగా బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న వారికి బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా ఉచితంగా నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో సేవ చేస్తున్న విషయం తెలిసిందే ఇటీవల రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ప్రత్యేక చొరవతో కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి కాకినాడ కడప లాంటి ప్రాంతాల్లో క్యాన్సర్ రేడియేషన్ వైద్య సహకారం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించేందుకు ముందుకు వచ్చిన విషయం తెలిసిందే

## బాబు విషబీజాలు.. ఏపీలో ఎమర్జెన్సీ పరిస్థితులు

- రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఇవాళ రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు కనిపిస్తున్నాయి
- వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- తన పార్టీ వాళ్లను పరామర్శించడానికి వస్తే తప్పేంటి

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి నెల్లూరు**



రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితు లు తలపిస్తున్నాయని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మా పార్టీ వాళ్లను పరామర్శించడానికి వస్తే తప్పేంటి?.. పర్యటన నేపథ్యం లో ఆంక్షలు విధించడం విడ్డూరంగా ఉందని అన్నారా యన. గురువారం నెల్లూరు పర్యటనలో భాగంగా.. అక్రమ కేసుల్లో జైల్లో ఉన్న మాజీ మంత్రి కాకాణితో ములాఖత్ అయ్యారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి మీడియాతో వైఎస్ జగన్ మాట్లాడారు. మా పార్టీ శ్రేణులు, అభిమా నులు రాకుండా రోడ్లను తవ్విన అధ్వాన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రతిపక్ష నేతను చూసి చంద్రబాబు ఇంతలా ఎందుకు - మిగతా3లో

# ఆంధ్ర క్రికెట్ సంఘం ఎన్నికలకు సర్వం సిద్ధం

-మొదటిపేజీ తరువాయి

కార్యవర్గం ఏర్పాటు చేయడానికి రంగం సిద్ధమైంది ఇందుకు సంబంధించి నారా లోకేష్ ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నారు నారా లోకేష్ ఏ విధంగా నిర్ణయం తీసుకుంటారు అన్నది క్రికెటర్లలో ఆసక్తి నెలకొని ఉంది ఏది ఏమైనా ఆంధ్ర క్రికెటర్ లో ఇప్పుడు ఎక్కడ చూసినా ఆంధ్ర క్రికెట్ ఎన్నికలపైనే చర్చ జరుగుతుంది ఏదైనా అద్భుతం జరిగితే తప్ప ఎన్నికలు జరిగే అవకాశం లేదు ఈసారి కూడా పాత కార్యవర్గమే వచ్చే అవకాశం ఉంది ఒకటి రెండు మార్పులు మినహా అది కూడా లోకేష్ జోక్యం చేసుకుంటేనే సాధ్యమవుతుంది లేకపోతే అదే కార్యవర్గం ఈనెల మూడవ తారీఖున నామినేషన్లు వేయడానికి రంగం సిద్ధం చేసుకున్నట్లు అత్యంత విశ్వసనీయంగా తెలిసింది ఇప్పటికే ఎన్నికలకు సంబంధించి రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులతో ఓటర్లతో కేసినేని చిన్ని హైదరాబాదులో కొంతమందితో సమావేశమయ్యారు సానా సతీష్ బాబు కార్యదర్శి కూడా అందరి అభిప్రాయాలను తీసుకున్నారు అందరి అభిప్రాయాలను తీసుకొని ఐకమత్యంగా ఏకగ్రీవంగా ఎన్నికలు చేసుకోవడానికి సర్వం సిద్ధమైంది

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) ఎన్నికలకు సంబంధించి కూటమి నాయకులందరూ ఏకాభ్రాయానికి రావాలని నిర్ణయించినట్లు తెలిసింది గతంలో మాదిరిగానే నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు కూటమి నేతలందరూ ఇప్పటికే ఒకసారి సమావేశమైనారు బిజెపి నేత విష్ణుకుమార్ రాజు గతంలో జాయింట్ సెక్రెటరీగా ఉండగా ఈసారి తనకు మరొక ముఖ్యమైన పదవి కావాలని కోరుతున్నట్లు తెలిసింది విష్ణుకుమార్ రాజు మరలా జాయింట్ సెక్రెటరీ గా ఎన్నిక కావడానికి ఆసక్తి చూపట్లేదు అయితే ఆ పదవి చిత్తూరు జిల్లాకు చెందిన విజయకుమార్ ఆశిస్తున్నారు మరి కొంతమంది కూడా పదవులు కావాలని అడుగుతున్నారు విష్ణుకుమార్ రాజు తనకు పదవి వద్దంటేచిత్తూరు విజయ్ కుమార్ కి ఇస్తారా లేదా కొత్త వారిని తీసుకొస్తారా అన్నది విస్తృతంగా చర్చ జరుగుతుందికొత్తవారికి అవకాశం ఇవ్వాలని విష్ణు కుమార్ రాజు కోరినట్లు తెలుస్తుంది తనకు వేరే పదవి ఇస్తే తీసుకుంటానని జాయింట్ సెక్రటరీ మాత్రం వద్దని చెప్పినట్లు తెలిసింది ముఖ్యమైన పదవి కోసం బీజేపీ గట్టి ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఇటీవల కడపలో సమావేశమైన సౌత్ జోన్ జిల్లాల కార్యదర్శిలు అధ్యక్షులు తమకు కార్యవర్గంలో ఒక ప్రధానమైన పోస్ట్ ఇవ్వాలని కోరుతున్నారు తమకు నూతన కార్యవర్గంలో అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు ఇప్పటికే సౌత్ జోన్ నుంచి కర్నూలు జిల్లా నుంచి కేశినేని చిన్ని అధ్యక్షునిగా గతంలో ఎన్నికరు ఈసారి కూడా కర్నూలు జిల్లా నుంచి కేశినేని చిన్ని పేరుని ఆ జిల్లా వారు పంపించారు కేశినేని చిన్ని సౌత్ జోన్ కోటాలోనే అధ్యక్షునిగా ఎన్నిక కానుండడంతో మరి మరొకరికి అవకాశం ఇస్తారా అన్నది వేచి చూడాలి మరోవైపు గుంటూరు జిల్లాకు చెందిన మాజీ జిల్లా అధ్యక్షులు న్యాయవాది పప్పి ఎన్నికలు ఆంధ్ర క్రికెట్ నిబంధనల బైలాస్ ప్రకారం జరగట్లేదని ఎన్నికలను వెంటనే ఆపాలని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అంబుష్మన్ వద్ద పిటిషన్ దాఖలు చేశారు ఈ పిటిషన్ విచారణకు రానున్నది ప్రస్తుతం ఏసీఏ అధ్యక్షుడిగా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, కార్యదర్శిగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు, ఉపాధ్యక్షుడిగా పి.వెంకటరామ ప్రశాంత్, సంయుక్త కార్యదర్శిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు, కోశాధికారిగా దండమూడి శ్రీనివాస్, కౌన్సిలర్‌గా దంతు గౌర్ విష్ణుతేజ్ ఆయా పదవుల్లో కొనసాగుతున్న విషయం తెలిసిందే. వీరి కాలపరిమితి సమీపించడంతో ఆగస్టు 16న ఎన్నికలు నిర్వహించేందుకు ఏసీఏ ఎన్నికల అధికారి ఇప్పటికే షెడ్యూల్ విడుదల చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఓటర్ల ముసాయిదాను విడుదల చేసి అందులో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ఎన్నికల అధికారి నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఇప్పటికే సూచించారు. అయితే ప్రస్తుతం కొనసాగుతున్న వారే తిరిగి మూడు సంవత్సరాల కోసం 20 28వరకు నూతన కార్యవర్గం తిరిగిఎన్నికయ్యేందుకు ఇప్పటికే తెలుగుదేశం పార్టీ అధిష్టానం నుంచి గ్రీన్‌సిగ్నల్ వచ్చింది అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నారు

అభ్యంతరాలుంటే తెలియజేయండి..

ఎన్నికల కమిషనర్ విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితాలో ఏదైనా పేరు చేర్చడం పట్ల అభ్యంతరాలు ఉంటే వాటిని ఈ నెల 25న సాయంత్రం 5 గంటలలోపు సమర్పించాలి. అందిన అభ్యంతరాలను పరిశీలించి, విశ్లేషించిన తర్వాత, తుది ఓటర్ల జాబితా 30న ప్రచురిస్తామని ఎన్నికల అధికారి నిమ్మగడ్డ రమేష్ కుమార్ వెల్లడించారు.

ఓటర్లు వీరే..

34 మందికి ఓటు హక్కు ఉంది. రాష్ట్రంలోని ఉమ్మడి 13 జిల్లాల నుంచి ఒక్కొక్కరికి, 18 క్లబ్బుల నుంచి ఒక్కొక్కరికి, అదేవిధంగా ముగ్గురు అంతర్జాతీయ క్రీడాకారులకు ఓటు హక్కు కల్పించారు. ఇందులో గుంటూరు (గుంటూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్) నుంచి రెండు వేర్వేరు సంస్థలు ప్రాతినిధ్యం కోసం వివాదాలున్నందున, ప్రస్తుతం వీరికి ఓటు హక్కు నిలిపివేసి ఆ రెండు సంస్థలకు ఎన్నికల కమిషనర్ విడివిడిగా ఆదేశాలు జారీ చేశారు.

జిల్లాల వారీగా ఓటర్లు...

1. శ్రీకాకుళం (జిల్లా క్రికెట్ సంఘం) %-% పి.వై.ఎన్. శాస్త్రి
2. విజయనగరం (విజయనగరం జిల్లా క్రికెట్ అసోసియేషన్) %-% కె. అప్పల నాయుడు
3. విశాఖపట్నం (విశాఖపట్నం జిల్లా క్రికెట్ అసోసియేషన్) %-% పి. విష్ణు కుమార్ రాజు
4. తూర్పు గోదావరి (తూర్పు గోదావరి జిల్లా క్రికెట్ అసోసియేషన్) %-% ఎస్. సతీష్ బాబు
5. పశ్చిమ గోదావరి (పశ్చిమ గోదావరి జిల్లా క్రికెట్ అసోసియేషన్) %-% జి. ఆదిత్య వర్మ
6. కృష్ణా జిల్లా క్రికెట్ అసోసియేషన్ %-% డి. శ్రీనివాస్
7. ప్రకాశం జిల్లా క్రికెట్ అసోసియేషన్ %-% కె. నాగేశ్వర రావు
8. కడప (వై.ఎస్.ఆర్. జిల్లా క్రికెట్ అసోసియేషన్, కడప) %-% ఎం. భరత్ రెడ్డి
9. చిత్తూరు (చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్) %-% బి. విజయ్ కుమార్
10. అనంతపురం (అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్) %-% మాంచో ఫెర్రర్
11. కర్నూలు (కర్నూలు జిల్లా క్రికెట్ అసోసియేషన్) %-% కె. శివనాథ్
12. పొట్టి శ్రీరాములు నెల్లూరు (ఎన్డీసీఏ) %-% ఎస్. రాజశేఖర్ రెడ్డి

క్లబ్బుల నుంచి..

1. విజయనగరం క్రికెట్ క్లబ్ %-% డి. గౌర్ విష్ణు తేజ్
2. ది విశాఖపట్నం క్రికెట్ క్లబ్ %-% నాగభూషణ రెడ్డి
3. మెట్రో క్రికెట్ క్లబ్ %-% డి. ఎస్. వర్మ
4. రామ క్రికెట్ క్లబ్ %-% ఎం. సత్యాంష్
5. బ్లాక్ షర్ట్స్ క్రికెట్ క్లబ్ %-% వై. సురేంద్ర బాబు
6. వెల్‌కమ్ క్రికెట్ క్లబ్ %-% జి.వి. రమణ
7. పటేల్ క్రికెట్ క్లబ్ %-% ఎ. రామ్కి
8. ది గుంటూరు రిక్రియేషన్ క్లబ్, గుంటూరు %-% మోనిష్ షెగల్
9. ది గుంటూరు క్రికెట్ క్లబ్ %-% వి. కుప్పు స్వామి
10. గోపరాజు ప్రసాద్ మెమోరియల్ క్రికెట్ క్లబ్ %-% వి. దుర్గా ప్రసాద్
11. రవీంద్ర నగర్ క్రికెట్ క్లబ్ %-% టి. రమేష్‌చంద్ర
12. న్యూ క్రికెట్ క్లబ్ %-% బి. శ్రీనివాస రాజు
13. యునైటెడ్ క్రికెట్ క్లబ్, గుంటూరు %-% పి.వి.ఆర్. ప్రశాంత్
14. వెంకటగిరి సంస్థానం క్రికెట్ క్లబ్ %-% వి.వి.ఎస్.ఎస్.కె. యాచెంద్ర
15. వెంకటగిరి క్రికెట్ క్లబ్ %-% వి. మధుసూదన్ రావు
16. కర్నూలు బ్లూస్ క్రికెట్ క్లబ్ %-% సి.హెచ్.వి.ఎస్.ఎస్.సి. శ్రీనివాస్ రాజు
17. నెల్లూరు యునైటెడ్ క్రికెట్ క్లబ్ %-% పి. భాను ప్రకాష్ రెడ్డి
18. గాంధీ మెమోరియల్ క్లబ్ %-% ఎన్. విమల్ కుమార్

అంతర్జాతీయ క్రీడాకారులు

1. ఎం.ఎస్.కె. ప్రసాద్, 2. వై. వేణుగోపాల రావు, 3. ఆర్. కల్పన ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఓటర్లుగా ఉన్నారు వీరందరూ కలిసి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంటారు

# బాబు విషబీజాలు.. ఏపీలో ఎమర్జెన్సీ పరిస్థితులు

-మొదటిపేజీ తరువాయి



భయపడుతున్నారు?. ఇవాళ వేల మంది పోలీసులు.. లెక్కలేనంత మంది డీఐజీలు, డీఎస్పీలు ఉన్నారు. వీళ్లంతా నా సెక్యూరిటీ కోసం కాకుండా.. అభిమానులను ఆపడం కోసం ఉన్నారు. సూపర్‌సిక్స్ అంటూ ప్రజలను మోసం చేశారు. నాడు నేడు ఆగిపోయింది. ఇంగ్లీష్ మీడియం ఆగిపోయింది. అన్ని పథకాలు ఆపేశారు. వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేశారు. తన పాలన చూసి చంద్రబాబే భయపడుతున్నారు. ప్రజలకు సమాధానం చెప్పుకోలేకే రెడ్‌బుక్ రాజ్యాంగం. ప్రశ్నించేవారి గొంతులను నొక్కేస్తున్నారు. ఆరుసార్లు ఎమ్మెల్యే అయిన ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై దాడికి ప్రయత్నించారు. ప్రసన్న ఇంటిపైకి 80 మందిని పంపి దాడి చేయించారు. మారణాయుధాలతో ఇంట్లోకి ప్రవేశించి.. ఫర్నీచర్ ధ్వంసం చేశారు. ఆ దాడితో ప్రసన్న తల్లి వణికిపోయారు. ఆ సమయంలో ప్రసన్న ఇంట్లో లేరు కాబట్టి సరిపోయింది. లేకుంటే చంపి ఉండేవారేమో. ఇళ్లపై దాడులేంటి.. మనుషుల్ని చంపాలని చూడడమేంటి?. మనిషి నచ్చకపోతే చంపేస్తారా?.. ఇలాంటి దిగజారుడు రాజకీయాలు గతంలో చూడలేదు. మా పార్టీ మహిళా నేతలు రోజా, ఉప్పాడ హారిక, విడదల రజిని లాంటి వాళ్లను ఉద్దేశించి టీడీపీ నేతలు ఎంత దారుణంగా మాట్లాడారో అంతా చూశారు. రాష్ట్రంలో చంద్రబాబు విషబీజాలు నాటారు.. కాకాణి గోవర్ధన్‌పై 14 కేసులు పెట్టారు. కావలిలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై దాడి చేశారు. దానిని ప్రశ్నించినందుకే తప్పుడు సాక్ష్యాలు సృష్టించి కాకాణిపై కేసులు పెట్టారు. ఒక రాజకీయ నాయకుడు ప్రెస్ మీట్ పెడితే.. దానిని వాట్సాప్‌లో షేర్ చేస్తే కేసులు పెడతారా?. ఒక కేసు అయిపోగానే మరో కేసు పెట్టి వేధిస్తున్నారు. ఏ తప్పు చేశాడని కాకాణిపై కేసులు పెట్టారు?. శాడిజం చంద్రబాబు నరనరాన పేరుకుపోయిందనడానికి ఇదే నిదర్శనం అని జగన్ అన్నారు. టీడీపీ కార్యకర్త సాక్ష్యం చెబితే కాకాణిపై కేసు పెడతారా?. మాగుంట శ్రీనివాసులు ఫోర్జరీ కేసులో చొవ్వా చంద్రబాబు కోసం కాకాణిపై కేసు పెడతారా?. టీడీపీ నేతల దాడుల్లో గాయపడిన బాధితులను పరామర్శించినా కేసులు పెడతారా?. పోలీసుల పక్షపాత ధోరణిని ఎత్తి చూపించినా కేసులు పెడతారా?. ఇంతకన్నా అన్యాయమైన పరిస్థితులు ఉంటాయా?.. అని జగన్ ప్రశ్నించారు. లిక్కర్ మాఫియాకు డాన్ చంద్రబాబే. కూటమి ప్రభుత్వంలో ఇల్లీగల్ పర్మిట్ రూంలో మద్యం అమ్ముతున్నారు. ఎమ్మార్పీ కంటే అధిక రేట్లకు అమ్ముతున్నారు. మద్యం కమీషన్లు చంద్రబాబు, ఎమ్మెల్యేలే పంచుకుంటున్నారు. సిలికా, క్వార్ట్జ్‌ను విచ్చలవిడిగా దోచేస్తున్నారు. మైన్స్ కమీషన్లు చంద్రబాబు, లోకేష్‌కే చేరుతున్నాయి. పరిశ్రమలు నడుపుకోవాలన్నా.. ముడుపులు చెల్లించాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. చంద్రబాబు పాలన ఎంత దారుణంగా ఉందో చెప్పడానికి ఈ పరిస్థితులే ఉదాహరణలు. నందిగం సురేష్‌ను జైల్లో పెట్టారు. వల్లభనేని వంశీని చిత్రహింసలు పెట్టారు. కాలేజీ రోజుల నాటి గొడవ.. పెద్దిరెడ్డితో కోపంతోనే మిథున్‌రెడ్డిపై చంద్రబాబు లిక్కర్ కేసు పెట్టారు. తన సొంత నియోజకవర్గంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాడనే కోపంతోనే చంద్రబాబు కేసు పెట్టించాడు. కొడాలి నాని, పేర్ని నాని.. పేర్ని నాని భార్యను, అనిల్ కుమార్ యాదవ్‌ను వేధిస్తున్నారు. ఇలా ఎంతో మంది(పేర్లు చదివి వినిపించారు) అన్యాయాలను ప్రశ్నిస్తున్నవాళ్ల మీద తప్పుడు కేసులు పెట్టారు అని జగన్ అన్నారు. చంద్రబాబూ.. మీరు ఏదైతే విత్తుతారో అదే రేపు పండుతుంది. ఎల్లకాలం మీ ప్రభుత్వం ఉండదు. కళ్లు మూసి తెరిచేలోపే మూడేళ్లు గడుస్తుంది. అప్పుడు మా ప్రభుత్వమే వచ్చింది. అప్పుడు కచ్చితంగా చంద్రబాబుకి, చంద్రబాబు అడుగులకు మడుగులు ఒత్తిన అధికారులకు లెక్క జమ తీసి చట్టం ముందు నిలబెడుతాం. తప్పు చేసిన ప్రతీ ఒక్కరికి శిక్ష తప్పదు. ఇప్పటికైనా అది గుర్తించండి.. అని జగన్ మరోసారి హెచ్చరించారు.

## జగన్ పరిపాలన చేయలేదు..

## అవినీతి ముఠాను నడిపారు: మాణికం ఠాగూర్

**అమరావతి:** ఏపీ మాజీ సీఎం, వైకాపా అధినేత జగన్ ఓ అవినీతి శాస్త్రవేత్త అని ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి మాణికం ఠాగూర్ వ్యాఖ్యానించారు. మద్యం ముడుపుల కేసులో రూ.11 కోట్లు దొరకటంపై ఆయన స్పందించారు. “తొలి విడతలో రూ.11 కోట్ల మద్యం ముడుపులు పట్టుబడ్డాయి. జగన్ చేసిన దోపిడీ నగదు ప్రస్తుతం పోలీసుల కస్టడీలో ఉంది. మొత్తం రూ. 3,500 కోట్ల స్కామ్ జరిగింది. మద్యం ముడుపులతోనే సినిమాలు, ఆస్పత్రులు నిర్మించారు. ఆ డబ్బుతోనే షెల్ కంపెనీలు ఏర్పాటు చేశారు. ఈ కుంభకోణంలో మనీలాండరింగ్ జరిగింది. జగన్ పరిపాలన చేయలేదు.. అవినీతి ముఠాను నడిపారు. ”అని విమర్శలు గుప్పించారు.

## ఆగస్టు 2న ‘అన్నదాత సుఖీభవ’

కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.6,000 సాయంతో కలిపి రాష్ట్ర వాటాగా మరో రూ.14,000 కూటమి ప్రభుత్వం ఇవ్వనుంది. అన్నదాత సుఖీభవ పథకం కింద ఏడాదికి రైతుకు రూ.20,000లను 3 విడతలుగా ప్రభుత్వం ఇవ్వనుంది. మొదటి విడతలో రాష్ట్రం వాటా రూ.5,000.. కేంద్రం వాటా రూ.2,000 చొప్పున ఆగస్టు 2న విడుదల చేయనున్నారు. రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు ‘అన్నదాత సుఖీభవ’తో లబ్ధి చేకూరనుంది. ఇందుకోసం రూ.2,342.92 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో పీఎం కిసాన్ మొదటి విడత కింద కేంద్ర ప్రభుత్వం రూ.831.51 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. కాగా, ఆగస్టు 2న ప్రకాశం జిల్లా దర్శిలో ‘అన్నదాత సుఖీభవ’ పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు.

## చంద్రబాబు పర్యటనలో ఎటువంటి లోపాలు ఉండకూడదు

-మొదటిపేజీ తరువాయి

పరిశీలించారు. ముందుగా, జమ్మలమడుగులోని గవర్నమంట్ పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ను, అనంతరం గూడెం చెరువు వద్ద ప్రజా వేదిక ఏర్పాట్లను పరిశీలించారు. సభాస్థలి వద్ద ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పర్యటనల సలహాదారు పెందుర్తి వెంకటేష్, శాసన సభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, టీడీపీ నాయకులు రెడ్డప్ప గారి శ్రీనివాసుల రెడ్డి, భూపేష్ రెడ్డి, కడప, బద్వేల్ ఆర్డీవోలు జాన్ ఎర్విన్, చంద్ర మోహన్, పోలీసు అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం లో సిపిఐ జిల్లా మహాసభలు!

**- పట్టణమంతా ఎర్రజెండాలతో రెపరెపలు**

**- మహాసభలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, కార్యదర్శ వర్గ సభ్యులు జగదీష్ , రామచంద్రయ్య హాజరు**

**- భారీగా సిపిఐ శ్రేణులు....**






**అంకుశమ్ న్యూస్ ధర్మవర%శీ% జూలై 31** ధర్మవరం పట్టణంలోనీ పోతుకుంట రోడ్డు నందు ఎన్ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు గురువారం నుంచి రెండు రోజులపాటు సిపిఐ సత్యసాయి జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు పేర్కొన్నారు. గురువారం. మధ్యాహ్నం 2:30 గంటలకు శివానగర్ శివాలయం నుండి ర్యాలీగా బయలుదేరి తేరుబజార్, అంజుమాన్ సర్కిల్, కళాజ్యోతి సర్కిల్, కాలేజ్ సర్కిల్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ చేరుకొని మధ్యాహ్నం 4 గంటలకు అక్కడే భారీ బహిరంగ సభ నిర్వహించడం జరిగింది ఈ భారీ బహిరంగ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్, రామచంద్రయ్య, తో పాటు పలువురు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు ప్రజా సంఘాల నాయకులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి సిపిఐ కామ్రేడ్లు తరలివచ్చారు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ధర్మవరం సి పి ఐ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## సింగపూర్ పర్యటనతో 45వేల కోట్ల పెట్టుబడులు

-మొదటిపేజీ తరువాయి

అతిపెద్ద స్టీల్‌ప్లాంట్, డేటా సెంటర్‌లు ఏపీలో ఏర్పాటు కాబోతున్నట్లు వెల్లడించారు. “2019-24 మధ్య ఏపీ బ్రాండ్‌ను జగన్ నాశనం చేశారు. అమరావతిని సంయుక్తంగా అభివృద్ధి చేద్దామని సింగపూర్ కోరింది. ఆ దేశ ప్రభుత్వం చెప్పే మాటలు వినకుండా గత ప్రభుత్వం ఒప్పందాలను రద్దు చేసింది. పారదర్శకతలో సింగపూర్ అగ్రస్థానంలో ఉంటుంది. అలాంటి దేశంపై అవినీతి ముద్ర వేశారు. అమర్‌రాజా, లులు సహా పలు కంపెనీలను జగన్ తరిమేశారు. కానీ, కర్ణాటకకు బెంగళూరు, తమిళనాడుకు చెన్నై, ఏపీకి చంద్రబాబు ఉన్నారు. ఐటీ పటంలో విశాఖను పెట్టాలని నిర్ణయించుకున్నాం.

**హెరిటేజ్‌కు కూడా ఇవ్వలేదు.. టీసీఎస్‌కు ఇచ్చాం**

ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా టీసీఎస్‌కు ఎకరా రూ.99పైసలకే భూమి కేటాయించాం. దీనిపై వైకాపా నేతలు కోర్టుకెళ్లారు. తక్కువ ధరకు భూముల్ని మేం హెరిటేజ్‌కు కూడా ఇవ్వలేదు.. టీసీఎస్‌కు ఇచ్చాం. ఉద్యోగాలు వస్తాయని రూ.99పైసలకే భూములు ఇస్తున్నాం. అందులో తప్పేంటి?వైకాపా తెచ్చిన పెట్టుబడులకంటే మా ప్రభుత్వం 14 నెలల్లో తెచ్చిన పెట్టుబడులే ఎక్కువ.

**పెట్టుబడులు రాకుండా ఈ-మెయిల్ పంపించారు**

ఏపీకి పెట్టుబడులు రాకుండా సింగపూర్ అధికారులకు మురళీ కృష్ణ అనే వ్యక్తి ఈ-మెయిల్ పంపించారు. రేపోమాపో ఏపీలో ప్రభుత్వం మారిపోతుందని అందులో పేర్కొన్నారు. మురళీకృష్ణకు వైకాపా నేతలతో సంబంధాలున్నాయి. పెట్టుబడుల కోసం తమిళనాడులో డీఎంకే, ఏఐడీఎంకే కలిసికట్టుగా పనిచేస్తాయి. ఏపీలో మాత్రం పెట్టుబడులు రాకుండా కంపెనీలకు వైకాపా లేఖ రాస్తుంది. ఇలా లేఖలు పంపితే పెట్టుబడులు పెట్టడానికి ఎవరు ముందుకొస్తారు?ఇలా చేస్తే నష్టపోయేది తెలుగువారే”అని మంత్రి లోకేశ్ అన్నారు.

## మద్యం స్కామ్‌లో స్వాధీనం చేసుకున్న సొమ్ముపై కోర్టు కీలక నిర్ణయం

**విజయవాడ :** మద్యం కుంభకోణం కేసులో నగదు సీజ్ వ్యవహారంపై ఏసీబీ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సీజ్ చేసిన ఈ నగదు మొత్తాన్ని బ్యాంక్‌లో డిపాజిట్ చేయాలని సిట్‌ను ఏసీబీ కోర్టు గురువారం ఆదేశించింది. విజయవాడ ఎస్‌బీఐ మాచవరం శాఖలో ఈ నగదునంతా డిపాజిట్ చేయాలని జారీ చేసిన ఆదేశాల్లో కోర్టు స్పష్టం చేసింది. బుధవారం హైదరాబాద్ శంషాబాద్‌లోని కాచారంలో రూ. 11 కోట్ల నగదును సీజ్ చేసినట్లు కోర్టులో సిట్ అధికారులు మెమో దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ఏసీబీ కోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ఏసీబీ కోర్టు ఆదేశాలతో మరికొద్దిసేపట్లో సిట్ కార్యాలయం నుంచి రూ. 11 కోట్ల నగదును తరలించి మాచవరం ఎస్‌బీఐ బ్రాంచ్‌లో సిట్ అధికారులు డిపాజిట్ చేయనున్నారు. మద్యం కుంభకోణం కేసులో ఇప్పటికే పలువురిని సిట్ అధికారులు విచారించారు. ఆ క్రమంలో వరుణ్‌ను విచారించారు. అతడు చెప్పిన ఆధారాలతో బుధవారం హైదరాబాద్‌లోని శంషాబాద్ కాచారంలో ఒక ఇంట్లో రూ.11 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆ నగదును ఏపీలోని సిట్ కార్యాలయానికి తరలించారు. అందుకు సంబంధించిన నివేదికను ఏసీబీ కోర్టుకు సిట్ అధికారులు ఈ రోజు సమర్పించారు. ఈ నేపథ్యంలో కోర్టు పైవిధంగా ఆదేశించింది. మరోవైపు మద్యం కుంభకోణంలో ప్రమేయమున్న రాజ్ కసిరెడ్డి, గోవిందప్ప బాలాజీతోపాటు మాజీ సీఎం వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌తోపాటు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డిని ఇప్పటికే అరెస్ట్ చేశారు. సిట్ అధికారులు వారిని విచారించారు. వాటి ఆధారంగా పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారిలో బునేటి చాణక్య, వరుణ్, వినయ్ తదితరులు ఉన్నారు. ఇంకోవైపు.. ఎన్నికల ఫలితాల్లో కూటమి గెలవడంతో.. ఈ కేసుతో ప్రమేయమన్న పలువురు విదేశాలకు వెళ్లిపోయారు. వారిని సైతం వెనక్కి తీసుకు వచ్చేందుకు సిట్ అధికారులు చర్యలు చేపట్టారు. అదీకాక.. రూ. 3500 కోట్ల మేర మద్యం కుంభకోణం జరిగినట్లు ఈ దర్యాప్తులో తెలింది. అందులో రూ. 11 కోట్లను నిన్న సిట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

# స్మశాన వాటిక సమస్యను పరిష్కరించండి

- మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ కు విజ్ఞప్తి
- 25, 26, 27, 28 వార్డులలో మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమం
- పింఛన్లపై ఎక్కువగా అర్జీలు.. త్వరలోనే మంజూరు అవుతాయన్న శ్రీరామ్



**అంకుశం న్యూస్ ధర్మవరం జూలై 31:** స్మశాన వాటిక లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని 28వ వార్డుకు చెందిన ప్రజలు పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. ధర్మవరం పట్టణంలో ఆయన చేపట్టిన మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమం గురువారం కూడా కొనసాగింది. 25 వ వార్డు ఎర్రగుంట సర్కిల్ పార్థసారథి నగర్ సచివాలయం వద్ద, 26వ వార్డు లక్ష్మీ చెన్నకేశవపురం సచివాలయం వద్ద, 27వ వార్డు ఇందిరమ్మ కాలనీ షాది మహల్ వద్ద, 28వ వార్డు కేతిరెడ్డి కాలనీ సచివాలయం వద్ద గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ స్వయంగా పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. హౌస్ మ్యాపింగ్, కొత్త రేషన్, కార్డులు పింఛన్లు ఇళ్ల స్థలాలు వంటి వాటి మీద ఎక్కువగా అర్జీలు ఇచ్చారు. స్థానిక నాయకులు ఈ సమస్యల మీద ప్రత్యేకంగా నోట్ చేసుకొని శ్రీరామ్ దృష్టికి తీసుకువచ్చారు. అర్జీదారులతో ఓపిగ్గా మాట్లాడి కొన్ని సమస్యలకు నిర్ణీత గడువులోగానే పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. మరికొన్నింటి సమస్యల పరిష్కారానికి సమయం పడుతుందని స్పష్టత ఇచ్చారు. ఈ కార్యక్రమం ఏర్పాటుపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కేతిరెడ్డి కాలనీ వాసులు తమ ప్రాంతంలో స్మశాన వాటిక సరిగా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. పట్టణం మధ్యలో ఉన్న స్మశాన వాటికలో కూడా స్థలం ఉండటం లేదన్నారు. ఈ సమస్యకు పరిష్కారం చూపించాలని శ్రీరామ్ కు విజ్ఞప్తి చేయగా.. కచ్చితంగా దీని గురించి మున్సిపల్ అధికారులతో మాట్లాడి అనువైన స్థలం చూపిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం త్వరలోనే కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేస్తుందని శ్రీరామ్ అన్నారు. ప్రజలు తమ దృష్టికి తీసుకొస్తున్న సమస్యల్లో చాలా వరకు పరిష్కరించదగినవి ఉన్నాయన్నారు. కొన్ని సమస్యలు ప్రభుత్వ స్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఏడాది పాలన తర్వాత ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకోవడం పట్ల వారు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే వారి సమస్యలను పరిష్కరించే బాధ్యత స్థానిక నాయకులు తీసుకునే విధంగా చూస్తామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఈ కార్యక్రమం ప్రారంభమైందని... మొత్తం అన్ని సచివాలయంలో పరిధిలో సమస్యలు స్వీకరించిన తర్వాత వాటి పరిష్కారం దిశగా అడుగులు వేస్తామని శ్రీరామ్ స్పష్టం చేశారు...

# పరిటాల రవి కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం హర్షణీయం

- మంత్రి సవితతో పాటు పరిటాల అభిమానులకు నా ప్రత్యేక కృతజ్ఞతలు





**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 31 :** శ్రీ సత్య సాయి జిల్లాపెనుకొండ నియోజకవర్గంపై మాజీ మంత్రి వర్యులు, టిడిపి నాయకులు స్వర్గీయ పరిటాల రవీంద్ర గారి ముద్ర ఎప్పటికీ చెరిగిపోదని రాప్తాడు ఎమ్మెల్యే, పరిటాల రవీంద్ర గారి సతీమణి పరిటాల సునీత అన్నారు. పెనుకొండ కేంద్రంగా పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు మంత్రి సవిత వేగంగా అడుగులు వేస్తున్నారు. ఈ విగ్రహ ఏర్పాటుకు సంబంధించి స్థల పరిశీలన కూడా చేశారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే పరిటాల సునీత మంత్రి సవితతో పాటు పరిటాల అభిమానులకు, శ్రేయోభిలాషులకు, టీడీపీ శ్రేణులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆరోజు భూస్వామ్య విధానాలు, పెత్తందారులకు వ్యతిరేకంగా పేదల పక్షాన నిలబడిన నాయకుడు, అణగారిన వర్గాలకు న్యాయంచేసేందుకు పోరాడిన పోరాటాల యోధుడు, ప్రజల మధ్య లేకున్నా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు పరిటాల రవీంద్ర అని అన్నారు. పెనుకొండ కేంద్రంగా ఈ దౌర్జన్యాలను పరిటాల రవి ధైర్యంగా ఎదుర్కొన్నారన్నారు. ఎన్నో కుటుంబాలకు ఆయన అండగా నిలిచారన్నారు. అందుకే నేటికీ ఆయన్ని ఒక దేవుడిగా కొలుస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యేగా మంత్రిగా పెనుకొండ, రాప్తాడు నియోజకవర్గాల్లో ఆయన ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఆయన భావితరాలకు కూడా గుర్తుండే విధంగా పెనుకొండలో కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా మంత్రి సవితతో పాటు పరిటాల అభిమానులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పరిటాల సునీత అన్నారు..

## రికార్డులు పరిశీలించి న్యాయం చేయండి

- బాధితుల విజ్ఞప్తి



**కనిగిరి జూలై 31 అంకుశం న్యూస్ :** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు గ్రామంలో ప్రభుత్వ భూములపై వివాదాలు చెలరేగాయి. సర్వే నంబరు 110లో ప్రభుత్వం అప్పట్లో పంపిణీ చేసిన భూములకు సంబంధించి తమకు పూర్తి అధికారాలు ఉన్నాయని, ఆయా రికార్డులను పరిశీలించి న్యాయం చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు. గ్రామస్తులైన తిరువీధి విజయలక్ష్మి, దారపనేని తిరుపతమ్మలుకు 1987లో కనిగిరి అసైన్మెంట్ కమిటీ మా పేర్లపై భూములు మంజూరు చేసిందన్నారు. ఒక్కొక్కరికి ఐదు ఎకరాల చొప్పున పథకం కింద పంపిణీ జరిగింది. ఇందుకు సంబంధించి వన్ బి, అడంగల్, 1ఎ, డీకే రిజిస్టరు, మాన్యువల్ అడంగల్, డిజిటల్ అడంగల్ వంటి ప్రభుత్వ పత్రాలలో మాకు సంబంధించిన వివరాలన్నీ స్పష్టంగా ఉన్నాయి. కానీ మా కుటుంబ యజమానులు మరణించిన తరువాత కొంతమంది వ్యక్తులు భూమిపై ఆక్రమణకు ప్రయత్నిస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల మేమే దుక్కులు దున్ని సాగు చేశాం. భూమి మనదేనని చెబుతూ మేము సాక్ష్యాధారాలతో ఉన్నా కూడా, కొందరు వ్యక్తిగత కక్షలతో సమస్యలు సృష్టిస్తున్నారు. ప్రభుత్వమే మంజూరు చేసిన భూములకు ఇప్పుడు మాకు సమస్యలు ఎదురవుతుండడం బాధాకరం అని వారు వాపోయారు. ఈ విషయంపై తహసిల్దార్ రామచంద్రుని వాసుదేవరావు స్పందిస్తూ సంబంధిత ప్రభుత్వ పత్రాలను పూర్తిగా పరిశీలించి ఎవరి హక్కు వారికి తీసుకురావడానికి అవసరమైన చర్యలు తప్పకుండా తీసుకుంటాం అని భరోసా ఇచ్చారు.

# అల్ల బకాష్ మీ శేష జీవితం బాగుండాలి






- అనంత జిల్లా ఎస్పీ పి జగదీష్
- పదవీ విరమణ చేసిన అనంతపురం నాల్గవ పట్టణ ఎస్సై కు జిల్లా ఎస్పీ జగదీష్ చేతుల మీదుగా సన్మానం

**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం జూలై 31 :** అనంతపురం జిల్లాలో నాలుగు దశాబ్దాలకు పైగా పోలీస్ శాఖలో సేవల సేవలందించిన అల్లా బకాస్ శేష జీవితం సుఖమైన సంతోషంగా ఉండాలని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ ఆకాంక్షించారు. అనంతపురం నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్లో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన ఎస్సై అల్లాబకాష్ కు జిల్లా ఎస్పీ పి.జగదీష్ చేతుల మీదుగా ఈరోజు సన్మానం చేశారు. పూలమాల వేసి శాలువాతో సత్కరించారు. పోలీసుశాఖలో 1984 సం. అడుగుపెట్టి కానిస్టేబుల్ నుండీ ఎస్సై వరకు అల్లాబకాష్ చేసిన సేవలను ఈసందర్భంగా గుర్తు చేసుకున్నారు. నాలుగు దశాబ్దాలకు పైగా పోలీసుశాఖకు సేవలు అందించిన అల్లా బకాష్ శేషజీవితం సుఖమయంగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించిన జిల్లా ఎస్పీ జగదీష్ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ లు మధు, పవన్ కుమార్, రాముడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహాక్ కమిటీ సభ్యులు గాండ్ల హరినాథ్ మరియు రిటైర్డ్ అయిన ఎస్సై అల్లాబకాష్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# హిందూపురం అభివృద్ధికి కేంద్రం నిధులు ఇవ్వాలి

- నందమూరి బాలకృష్ణ కేంద్ర మంత్రులకు విజ్ఞప్తి



**అంకుశం ప్రతినిధి అమరావతి జూలై 31 :** సత్యసాయి జిల్లా హిందూపురం నియోజకవర్గానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ద్వారా పలు పథకాలకి రోడ్లకి ఇతర అవసరాలకి వెంటనే నిధులు కేటాయించాలని హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఢిల్లీలో వివిధ కేంద్ర మంత్రులు కలిసి విజ్ఞప్తి చేశారుహిందూపురం నియోజకవర్గ అభివృద్ధి, నిధులు మంజూరు, ఇతర సమస్యల పరిష్కారాలు కోసం ఈరోజు ఢిల్లీలో పార్లమెంట్ స్పీకర్ ఓం బిర్లా ని, కేంద్ర రోడ్డు మరియు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గారిని, కేంద్ర గృహనిర్మాణ మరియు పట్టణ వ్యవహారాల మంత్రి శ్రీ మనోహర్ లాల్ ఖట్టర్ ని కలిసిన హిందూపురం ఎమ్మెల్యే, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ . ఈ కార్యక్రమంలో సహచర పార్లమెంట్ సభ్యులతో కలిసి పాల్గొన్న అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఇతర పార్లమెంట్ సభ్యులు పాల్గొన్నారు

## టిడిపి ఎంపీలతో కలిసి కేంద్రమంత్రుల్ని కలిసిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ



**అంకుశం ప్రతినిధి విజయవాడ జూలై 31:** హిందూపురం నియోజకవర్గం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గురువారం పార్లమెంట్ లో ఎంపీ కేశినేని శివనాథ్, ఇతర టిడిపి ఎంపీలతో కలిసి పలువురు కేంద్రమంత్రుల్ని కలిశారు. కేంద్ర గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాలు, విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, కేంద్ర రోడ్డు, రవాణా మంత్రి నితిన్ గడ్కరీ లను కలిసి హిందూపురం నియోజవకర్గం అభివృద్ధికి తోడ్పాటు అందించాల్సిందిగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పలు వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంటరీ పార్టీ నాయకుడు, ఎంపీ లావుకృష్ణదేవరాయులు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు,ఎం.పి ఎం.శ్రీభరత్, ఎంపీ హరీష్ మాథుర్, ఎంపీ తెన్నేటి ప్రసాద్,ఎంపీ బీకే పార్థసారథి, ఎంపీ లక్ష్మీనారాయణ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జనం గుండెల్లో జగన్ ఉన్నారు

వైఎస్ జగన్ నెల్లూరు పర్యటనలో ప్రభుత్వ ఆంక్షలపై అనంత మండిపాటు



**అంకుశం న్యూస్ అనంతపురం, జూలై 31 :** రాష్ట్రంలో జిల్లాలలో వైఎస్ జగన్ పర్యటనను అడ్డుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఇది దుర్మార్గమైన చర్య అని వైయస్ జగన్ అడ్డుకోవడం ఎవరి తరం కాదని జనం గుండెల్లో వైయస్ జగన్ ఉన్నారని జగన్ పర్యటనకు జనం ఎవరు అడ్డుకున్నా తండోపతండాలుగా వస్తారని ఇది సత్యం అని అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి అన్నారు. అనంతపురంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మీడియా సమావేశంలిమాట్లాడుతూ.. వైఎస్ జగన్ పర్యటలను అడ్డుకోవడం ఎవరి తరం కాదు అని వెంకట్రామిరెడ్డి అన్నారు. దేశంలోనే అత్యంత ప్రజాదరణ ఉన్న అతి కొద్ది మంది నాయకుల్లో వైఎస్ జగన్ ఒకరులి. అక్రమ కేసులు, అరెస్టులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ భయపడదు.లినెల్లూరుకు వైఎస్ జగన్ వెళ్తున్న సమయంలో ప్రభుత్వం తీరును చూసి దేశమంతా విస్మయం చెందతోంది. వైఎస్ జగన్ పులివెందుల ఎమ్మెల్యే మాత్రమే.. 11 మంది ఎమ్మెల్యేలే ఉన్నారని వ్యంగ్యంగా మాట్లాడారు. మరి పులివెందుల ఎమ్మెల్యే బయటకు వస్తే ఎందుకంత భయపడుతున్నారు?లిఅని వెంకట్రాంరెడ్డి నిలదీశారు

## అనపర్తి రైల్వే స్టేషన్ కి జన్మభూమి ఎక్స్ ప్రెస్ కి హాల్ట్ ఇప్పించండి-ఎంపీ పురంధేశ్వరి

- అనపర్తి పరిసర వాసుల చిరకాల కలను నెలవేర్చేందుకు పీ పురంధేశ్వరి, MLA నల్లమిల్లి ప్రయత్నాలు ముమ్మరం
- త్వరలోనే ఆశ నెరవేరే అవకాశం



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 31:** పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి రైల్వే బోర్డ్ ఛైర్మన్ శ్రీ.సతీష్ కుమార్ తో ఢిల్లీ లో రైల్‌భవన్‌లో సమావేశమై గోదావరి పుష్కరాల దృష్ట్యా రాజమండ్రి, గోదావరి, కొవ్వూరు నిడదవోలు రైల్వేస్టేషన్ల అభివృద్ధి పనులను వేగవంతం చేయమని కోరడంతో పాటు కొవ్వూరు, అనపర్తి రైల్వేస్టేషన్లలో లో రైళ్ల నిలుపుదలను పునరుద్ధరించాలని కోరారు. ముఖ్యంగా అనపర్తి రైల్వే స్టేషన్ కి జన్మభూమి ఎక్స్ ప్రెస్ హాల్ట్ ఆవశ్యతను ఆమె వివరించారు.

## లండన్ లో ప్రతిభ చాటిన ఎమ్మెల్యే పరిటాల సునీత మేనకోడలు మేఘన

- క్వీన్ మేరీ యూనివర్సిటీలో మాస్టర్ ఆఫ్ సైన్స్ లో టాపర్ గా నిలిచిన మేఘన
- ధర్మవరపు మేఘనకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సునీత, కుటుంబ సభ్యులు





**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 31:** రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మేనకోడలు ధర్మవరపు మేఘన లండన్ యూనివర్సిటీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఎమ్మెల్యే సునీత పెద్ద తమ్ముడు ధర్మవరపు బాలాజీ ప్రియసుధ దంపతుల కుమార్తె ధర్మవరపు మేఘన క్వీన్ మేరీ యూనివర్సిటీ ఆఫ్ లండన్ లో మార్కెటింగ్ బిజినెస్ మేనేజ్మెంట్ లో మాస్టర్ ఆఫ్ సైన్స్ చేశారు. లండన్ లో అతిపెద్ద యూనివర్సిటీల్లో నాలుగో స్థానంలో ఉన్న క్వీన్ మేరీ యూనివర్సిటీలో మేఘన అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, కుటుంబ సభ్యులు మేఘనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. తల్లిదండ్రులతోపాటు జిల్లాకు మంచి పేరు తెచ్చే విధంగా లండన్ లో ప్రతిభ కనబరిచారని సునీత అన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. మనం చదివే చదువు మన ప్రాంతంతో పాటు మన ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని ఆమె సూచించారు. మేఘనతోపాటు ఆమె తల్లిదండ్రులు బాలాజీ, ప్రియ సుధకు కూడా శుభాకాంక్షలు తెలిపారు..

# రాష్ట్ర ప్రగతి భావితరాల భవిష్యత్తు కోసమే

## -రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్





- సమస్యలు వింటూ.. ప్రభుత్వ ఏడాది ప్రగతిని వివరిస్తూ..
- స్కూలు విద్యార్థులతో ముచ్చటించిన మంత్రి సుభాష్
- విద్యార్థులతో కలిసి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం చేసినమంత్రి

**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 31:** సుపరిపాలనలో తొలి అడుగు ప్రచార కార్యక్రమం గురువారం రామచంద్రపురం నియోజవర్గంలో ఉత్సాహంగా వినూత్నంగా సాగింది. కూటమి ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ.. కరపత్రాలు పంచుతూ ఉత్సాహంగా సాగింది. రామచంద్రపురం రూరల్ మాలపాడు గ్రామంలో సుపరిపాలలో తొలిఅడుగు కార్యక్రమాన్ని ప్రజలు విశేషంగా ఆదరించారు. మంత్రి సుభాష్ ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు సానుకూలంగా విన్నారు. ప్రాధాన్యత క్రమంలో సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మాలపాడు లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో ముచ్చటించి, అక్కడ పరిస్థితులపై ఆరా తీశారు. అనంతరం విద్యార్థులతో కలిసి డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థినీ విద్యార్థులు ఉల్లాసంగా ఉత్సాహంగా మంత్రి సుభాష్ తో ముచ్చటలాడారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రగతి భావితరాల భవిష్యత్తు కోసమే కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, పని చేసే ప్రభుత్వానికి.. ప్రజల్ని విస్మరించిన దోపిడీదారులకు మధ్య ఉన్న బేధాన్ని రాష్ట్ర ప్రజలు గుర్తించారన్నారు. దేశ చరిత్రలో ఏ నాయకుడు ఇవ్వని సంక్షేమం సీఎం చంద్రబాబు తన ప్రజలకు అందిస్తున్నారని, చంద్రబాబు నాయకత్వంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమం రాష్ట్ర ప్రజలకు అందుతోందని, తల్లికి వందనం, పింఛన్ల పంపిణీ, ప్రజా సంక్షేమానికి పాటుపడుతోందని అన్నారు. సుదీర్ఘ ప్రభుత్వం సమర్థ నాయకత్వంతోనే ప్రజల జీవితాల్లో మార్పులు చేకూర్తాయని, సమర్థవంతమైన నాయకత్వంతోనే పేదల జీవితాల్లో గొప్ప మార్పు వస్తుందని, రాష్ట్రం కూడా అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, తెలుగుదేశం పార్టీ రూరల్, పట్టణ మండల అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, శివ, కూటమి పార్టీ నాయకులు, గ్రామ అధ్యక్ష మేడిశెట్టి శ్రీనివాసరావు. కార్యదర్శులు, బూత్, సెక్టార్ ఇన్చార్జిలు, బత్తుల ప్రవీణ్ డీసీ లు, అనుబంధ సంస్థల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అహుడా పరిధిలో ల్యాండ్ బ్యాంకు ని గుర్తించాలి...

## - ఇన్చార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ

**అంకుశం న్యూస్అనంతపురం, జూలై 31:** ఉమ్మడి అనంతపురం జిల్లా అహుడ పరిధిలో ల్యాండ్ బ్యాంక్ ని గుర్తించాలని ఇన్చార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ సంబంధిత శాధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం తన క్యాంపు కార్యాలయంలో అహుడా విభాగం లోని ప్రణాళిక మరియు ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి గురువారం నిర్వహించే ఈ సమావేశంలో ఇప్పటివరకు అహుడ అభివృద్ధి పనులపై జరిగిన పురోగతిపై ఇన్చార్జి జిల్లా కలెక్టర్ సమీక్షించారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలోని వివిధ మున్సిపాలిటీలను మరింతగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉన్న నేపథ్యంలో అహుడా పరిధిలో అవసరమైన ల్యాండ్ బ్యాంక్ ని ఎక్కువగా గుర్తించాలని ఇన్చార్జి కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఎం ఐ జి లేఔట్ లలో జరిగిన అభివృద్ధి పనుల గురించి ఆరా తీశారు. అనంతపురం, మడకశిర, కళ్యాణ్ దుర్గం, గుత్తి, పుట్టపర్తి హిందూపురం, పెనుగొండ తదితర ప్రాంతాలలో అ హు డా కు సంబంధించి చేపట్టిన చర్యలు మరియు ప్రస్తుత స్థితిగతులను అధికారుల ద్వారాఅడిగితెలుసుకున్నారు. ముఖ్యంగా అనుమతులు లేని, క్రమబద్ధీకరణ కానీ ప్లాట్ల





రిజిస్ట్రేషన్ లకు కచ్చితంగా అనుమతి పొందాల్సి ఉంటుందని ఇంచార్జ్ కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటికే రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్లు నిర్మాణాలకు ఏవైనా అడ్డంకులు ఉంటే తన దృష్టికి తెచ్చిన యెడల వాటి పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. అనుమతులేని క్రమబద్ధీకరణ చేసుకొని వారిపై జిల్లా పంచాయతీ అధికారి సమన్వయం చేసుకొని ప్రభుత్వ నిబంధనల మేరకు చర్యలు తీసుకునే విధంగా నోటీసులనుజారీచేయాలన్నారు.నగర ,పట్టణ కేంద్రాలలో ప్రజలకు నివాస యోగ్యమైన ప్రాంతాలకు దగ్గరగా భూములను ఎంపిక చేయాలన్నారు. అహుడా భూ సేకరణ లో పెండింగ్ లో ఉన్న పనులను సత్వరమే పూర్తి చేయాలని సూచించారు. అలాగే ఆయా లేఔట్స్ లలో డ్రైనేజీ , రోడ్లు, వాటర్ ట్యాంకు తదితర మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అహుడా మరియు రెవెన్యూ శాఖ సమన్వయంతో పనులను వేగవంతం చేయాలని ఇన్చార్జి కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అహుడా కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ప్లానింగ్ అధికారి ఇషాక్,ఈ ఈ దుష్యంత్, జెపిఓ హరీష్, సర్వేయర్ శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపర్తి లోశోభాయాత్ర పార్టీ ఐక్యత ర్యాలీ





- మాధవ్ గారి జీవిత ప్రయాణం - కార్యకర్తల ఆధారిత నాయకత్వానికి ప్రతీక.
- మంత్రి సత్య కుమార్ యాదవ్.

**అంకుశం ప్రతినిధి జూలై 31 :-** భారతీయ జనతా పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో జరిగిన శోభాయాత్ర మరియు విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం అద్భుతమైన ప్రజాభాగస్వామ్యం మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి మరియు ధర్మవరం శాసన సభ్యులు సత్య కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనతో పాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్, ఆదోని శాసన సభ్యులు పార్థసారథి, జిల్లా అధ్యక్షులు జీఎం శేఖర్, మరియు వేలాదిగా తరలివచ్చిన పార్టీ కార్యకర్తలు, మహిళా బృందాలు పాల్గొన్నారు. శోభాయాత్ర %-% భక్తి, క్రమశిక్షణ, ఐక్యతకు నిలువెత్తు నిదర్శనం పుట్టపర్తిలో సైమా హొటల్ నుండి ఆర్.వి.జె. ఫంక్షన్ హాల్ వరకు జరిగిన శోభాయాత్ర బీజేపీ ఆధ్యాత్మిక భావజాలానికి, సామూహిక క్రమశిక్షణకు ప్రతీకగా నిలిచింది. ఈ ఊరేగింపును పి.వి.ఎన్. మాధవ్, మరియు మంత్రి సత్య కుమార్ యాదవ్ ఉత్సాహభరితంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ యాత్ర ద్వారా పార్టీ కార్యకర్తల అంకితభావం, పార్టీ పట్ల విశ్వాసం స్పష్టంగా ప్రత్యక్షమైంది. విస్తృత స్థాయి సమావేశం %-% నాయకత్వానికి కార్యకర్తల మద్దతు శోభాయాత్ర అనంతరం జరిగిన జిల్లా స్థాయి కార్యకర్తల సమావేశంలో సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ....., పోకాల వంశీ నందెగ్ర మాధవ్, ఈరోజు రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నారు అంటే అది ఆయనకున్న నిబద్ధత, అహంభావం లేని ఆచరణ, కార్యకర్త స్థాయిలో మొదలైన విశ్వాస ప్రయాణం ఫలితమే. ఆయన ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా తమ రాజకీయ జీవితం ప్రారంభించారు. అనంతరం యువమోర్చా అధ్యక్షుడిగా పార్టీని ఉత్సాహంగా ముందుకు నడిపారు. ఇవాళ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మాధవ్ నిజమైన క్షేత్రస్థాయి నేతకు నిదర్శనం. పార్టీలో శ్రమించి ఎదగాలనే ఆశయాన్ని కలిగిన ప్రతి కార్యకర్తకు ఆయన ప్రస్థానం ఒక ఉత్తమ ఉదాహరణ. పార్టీలో పదవులు వారసత్వంగా రాకపోయినా, నిబద్ధతతో పనిచేస్తే ఎక్కడి నుంచైనా నాయకత్వం వరుసలోకి రావచ్చని ఆయన నిరూపించారు. ఇలాంటి నాయకుడి పట్ల కార్యకర్తల ప్రేమ, గౌరవం ఈ సభలో స్పష్టంగా కనిపించింది అని మంత్రి పేర్కొన్నారు. ధర్మవరం నుండి తెల్లవారుజామున నుండే కార్యక్రమానికి తరలివచ్చిన మహిళా కార్యకర్తల క్రమశిక్షణకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అనంతరం మంత్రి సత్య కుమార్ యాదవ్, ప్రధానమంత్రి మోదీ నాయకత్వం పట్ల గర్వాభిప్రాయం వ్యక్తం చేస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పై ప్రశంసలు కురిపిస్తూ: మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచ పటముపై తన గుర్తింపును మరింత బలంగా చాటింది. త్వరలో ఆయన జవహర్‌లాల్ నెహ్రూ గారిని అధిగమించి, దేశంలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందించిన నేతగా నిలవనున్నారు. ఇది ప్రతి దేశ భక్తుడికి గర్వించదగ్గ విషయం అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జి.ఎం. శేఖర్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర శివన్నారాయణ, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రమౌళి, బిజెపి జిల్లా ఇన్చార్జ్ బాలకృష్ణ యాదవ్, దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసే దేవానంద్, యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశి, పార్లమెంట్ సంయోజక్ హిందూపురం రమణమూర్తి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేశ్ రెడ్డి , శ్రీ తలుపుల గంగాధర్,అంజినేయులు, జిల్లా ప్రదాన కార్యదర్శులుఅమర దేవేంద్ర, .హరికృష్ణ గౌడ్, సాకే ఓబులేసు, బిజెపి సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ లో నిశ్చితార్థ పంక్షన్ లో ముఖ్యమంత్రిని, సతీమణి భువనేశ్వరిని, లోకేష్ ని,సతీమణి బ్రాహ్మణి ని కలసిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 31:** అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కి ముఖ్యమంత్రి కుటుంబం తో ఉన్న సాన్నిధ్యం గుర్తుచేసుకుంటూ నారా భువనేశ్వరిని మర్యాదపూర్వకంగా కలసిన MLA నల్లమిల్లి. అప్యాయంగా పలకరించిన అనంతరం ఆయనను బ్రాహ్మణి కి పరిచయం చేయబోయారు అంతలోనే బ్రాహ్మణి వీరు నాకు తెలియకపోవడమా అంటూ ఎన్నికలకు ముందు MLA టికెట్ విషయంలో నల్లమిల్లి చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. మీకు టికెట్ విషయంలో ముగింపు ఎలా ఉంటుందోనని తామంతా ఉత్కంఠగా నాడు ఎదురు చూసామని బ్రాహ్మణి నల్లమిల్లితో అన్నారు. తమ ఇంట్లో ప్రతీ సందర్భంలోను మీ టాపిక్ చర్చకు వస్తుందంటూ, పార్టీ పట్ల కమిట్మెంట్ తో మీరు నడుచుకున్న తీరు గురించి చంద్రబాబు తరచుగా గుర్తు చేసుకుంటూ ఉంటారని భువనేశ్వరి, బ్రాహ్మణి నల్లమిల్లితో చెప్పడంతో ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యిన నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.

## ధర్మవరం ప్రభుత్వ బాలికల కళాశాల లైబ్రరియన్ బదిలీ ఘనంగా వీడ్కోలు!



**అంకుశం న్యూస్ ధర్మవరం జూలై 31:** ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లైబ్రరీ యన్ హాజీ పీరా సింగనమల బదిలీ అయిన సందర్భంగా గురువారం స్థానిక కళాశాల ప్రాంగణంలో ఆయనకు ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఎం వనిత వాణి లెక్చరర్ మల్లికార్జున తదితరులు సిబ్బంది పాల్గొన్నారు. తనకు జరిగిన సన్మానానికి హాజీ పీరా ధర్మవరం బాలికల జూనియర్ కళాశాల సిబ్బంది కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఢిల్లీ ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ ఆర్యవైశ్య యువజన సంఘం సత్యసాయి జిల్లా అధ్యక్షులు



**అంకుశం న్యూస్ ధర్మవరం జూలై 31:** ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం సాయంకాలం ఢిల్లీ సెక్రటేరియట్ కార్యాలయంలో ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా ను ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు దూపకుంట్ల శబరి, భారతీయ జనతా పార్టీ యువ మోర్చా రాష్ట్ర నాయకులు మిట్టా వంశీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య యువజన సంఘం సత్యసాయి జిల్లా అధ్యక్షులు కలవల నాగ తేజ, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు అంబటి అవినాష్, కలవల రఘు, బండ్లపల్లి రాము తదితరులు పాల్గొన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రిని సన్మానిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య యువజన సంఘం సత్యసాయి జిల్లా అధ్యక్షులు కలవల నాగతేజ తదితరులు వున్నారు.

## అధిష్టానం నిర్ణయమే ఫైనల్

- పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల పోటీపై ఇన్చార్జి మంత్రి సవిత



**కడప/పులివెందుల ,జూలై 31:** పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ పోటీ చేయడంపై పార్టీ అధిష్టానం నిర్ణయమే ఫైనల్ అని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. పులివెందుల టీడీపీ కార్యాలయంలో గురువారం ఉదయం నియోజక వర్గ పార్టీ కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసుల రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవితో కలిసి ఇన్చార్జి మంత్రి సవిత పాల్గొన్నారు. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో పోటీపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రోడ్డు ప్రమాదంలో జెడ్పీటీసీ ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి మృతిచెందడంతో ఉప ఎన్నిక అనివార్యమైందన్నారు. ఉప ఎన్నికల్లో పోటీపై టీడీపీ అధిష్టానం నిర్ణయమే ఫైనల్ అని అన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు ఆదేశానుసారం నడుచుకుంటామని స్పష్టంచేశారు. ఉప ఎన్నికల్లో పోటీకి టీడీపీ శ్రేణులు సిద్ధంగా ఉన్నాయన్నారు. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల బరిలో మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి సతీమణిని గాని, ఆయన తమ్ముడిని గాని బరిలో నిలపాలని నియోజ వర్గ నేతలు, కార్యకర్తలు నిర్ణయించారన్నారు. ఇదే విషయం అధిష్టానం దృష్టికి తీసుకెళతామని, సీఎం చంద్రబాబునాయుడు తీసుకునే నిర్ణయం మేరకు పోటీపై స్పష్టత వస్తుందని వెల్లడించారు. శుక్రవారమే నామినేషన్లకు చివరి రోజని, నేటి సాయంత్రంలోగా అధిష్టానం నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని ఇన్చార్జి మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసుల రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి పాల్గొన్నారు. అంతకుముందు పులివెందులకు చేరుకున్న ఇన్చార్జి మంత్రి సవితకు తెలుగు తమ్ముళ్లు ఘన స్వాగతం పలికారు.